SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 02 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# బతుకమ్మకు గిన్నిస్ అవార్డులు

హైదరాబాద్, సెప్టెంబర్ 29: హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.





# మోగిన స్థానిక ఎన్నికల నగారా


బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్

## మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ

## తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

## తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక

## వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బీసీ రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లకు జీవో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహి స్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు.

మిగతా 2 లో



## కేటీఆర్.. చర్చకు సిద్ధమా?

రంగారెడ్డి.. పాలమూరు ప్రాజెక్టుపై మంత్రి జూపల్లి సవాల్

2

## పైరసీతో కోట్లల్లో నష్టాలు

మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03






## ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

హరీశ్‌రావు

02



ఇంటింటికీ

# జీఎస్టీ ఫలాలు

## రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం

అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ

జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు

జీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్ కమిటీతో భేటీలో సీఎం చంద్రబాబు



దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

05

**అమరావతి:** సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల

మిగతా 5 లో



## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు

మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 29: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా

మిగతా 2 లో



## సీన్ రివర్స్

వైసీపీ డిజిటల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు విడుదల రజనిపై ఫిర్యాదు చేసిన నేతలు

05

**అమరావతి :** వైసీపీ కొత్తగా తెచ్చిన 'డిజిటల్ బుక్' యాప్‌లో ఆ పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. మాజీ మంత్రి విడదల రజిని 2022లో నవతరం పార్టీ కార్యాలయం, తన ఇంటిపై దాడి చేయించారని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఫిర్యాదు చేశారు.

## జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి

మండిపడ్డ ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్

05



## ప్రేమ వ్యవహారంలో దారుణం



యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు



వివరాలు 2వ పేజీలో

30-09-25 Samayam_Layout 1 9/30/2025 4:35 AM Page 2






# ప్రేమ వ్యవహారంలో దారుణం

### యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు

**జగిత్యాల, సెప్టెంబర్ 29:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలుమార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు. అయితే కలత చెందిన సతీష్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఆ యువతి ఫొటో పెట్టి, తాను ప్రేమిస్తున్నానని ప్రకటిస్తూ, ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోరాదని సందేశం పోస్ట్ చేశాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువతి బంధువులు, శనివారం రాత్రి సతీష్ ఇంటి దగ్గరికి వెళ్లి కర్రలతో దాడి చేశారు. తీవ్ర గాయాల కారణంగా సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. జగిత్యాల గ్రామీణ పోలీసు ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు నిందితులు నథారి వినంజీ, శాంత వినంజీ, జలాల్‌పై హత్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించగా, నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఘర్షణకు దారి తీసిన ఐలవ్ మహమ్మద్




**ముంబై, సెప్టెంబర్ 29:** ఐ లవ్ మహమ్మద్' వివాదంపై మహారాష్ట్రలోని అహిల్యానగర్‌లో మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. 30 మందిని అరెస్టు చేశారు. అహిల్యానగర్ సిటీలోని మలివాడ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు 'ఐ లవ్ మహమ్మద్' రంగోలిని ఏర్పాటు చేశారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ ఒక వర్గానికి చెందిన వందలాది మంది సిటీలోని కొత్వాలి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనలకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై వదంతులు నమ్మరాదని ప్రజలను కోరారు. కాగా, రంగోలి వేసిన వ్యక్తులను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఒకరు పోలీసు కస్టడీలో ఉన్నారు. రంగోలి వివాదంతో రోడ్లపైకి వచ్చిన పలువురిని అదుపు చేసేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అహిల్యానగర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశామని, ప్రజలు వదంతులు నమ్మరాదని పోలీసులు కోరారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

### మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడించారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిఫ్టో కరెన్సీ ట్రేడింగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీనితో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అయితే రాష్ట్రమంతటా ఎన్నికల సందడి మొదలవగా కొన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించబోవడం లేదని ఎస్ఈసీ ప్రకటించింది. కరీంనగర్, ములుగు జిల్లాల్లో 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలకు 246 గ్రామ వార్డులు ఎన్నికలకు దూరంగా ఉండనున్నాయని స్పష్టం చేశారు. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.



### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 9 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 11 |
| పరిశీలన | : | అక్టోబర్ 12 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 15 |
| ఎన్నికల తేదీ | : | అక్టోబర్ 23 |
| ఓట్ల లెక్కింపు | : | నవంబర్ 11 |

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- రెండో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 13 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 15 |
| పరిశీలన | : | అక్టోబర్ 16 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 19 |
| ఎన్నికల తేదీ | : | అక్టోబర్ 27 |
| ఓట్ల లెక్కింపు | : | నవంబర్ 11 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 17 |
| స్వీకరణకు చివరి తేదీ | : | అక్టోబర్ 19 |
| పరిశీలన | : | అక్టోబర్ 20 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 23 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | అక్టోబర్ 31 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 21 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 23 |
| పరిశీలన | : | అక్టోబర్ 24 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 27 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | నవంబర్ 4 |

### గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత

| | | |
|---|---|---|
| నామినేషన్ల స్వీకరణ | : | అక్టోబర్ 25 |
| చివరి తేదీ | : | అక్టోబర్ 27 |
| పరిశీలన | : | అక్టోబర్ 28 |
| నామినేషన్ల ఉపసంహరణ | : | అక్టోబర్ 31 |
| ఎన్నికల తేదీ, ఫలితాలు | : | నవంబర్ 8 |



# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో



కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# ప్రజలకు కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్29 :** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.



# రంగారెడ్డి..పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా? : జూపల్లి



**హైదరాబాద్, సెప్టెంబర్29 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

# పేదలకు రూ.5కే అల్పాహారం

### రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ



సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷-లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

30-09-25 Samayam_Layout 1 9/30/2025 4:35 AM Page 3





# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబం 29:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. నాలుగు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని చెప్పి వృద్ధులను మోసం చేసిందన్నారు. యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యార్థులు, విద్యార్థినులకు స్కూటీలు అని చెప్పి మాటతప్పారా లేదా అని ప్రశ్నించారు?. తెలంగాణలో పరిస్థితులు ఇంత దారుణంగా ఉంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నడు' అని విమర్శించారు.

## రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు.

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

- రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్
- తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : జగదీశ్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. ఇల్లు లేని దగ్గర రోడ్లు వేయడం రేవంత్ మూర?త్వమే అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.

# తన స్టాప్ వచ్చేసింది.. ప్రయాణం కొనసాగుతుంది

- చివరి రోజు బస్‌లో ప్రయాణం.. సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్,సెప్టెంబర్ 29 :** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ - టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.

## స్థానికంలో కాషాయ జెండా ఎగురవేస్తాం : రాంచందర్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 29: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యమైనా తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రాష్ట్రపతి, గవర్నర్‌ల పేరిట కాలయాపన చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రెండేళ్లకే కాంగ్రెస్ మీద ప్రజలకు విరక్తి కలిగిందని విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వం మీద ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురువేస్తామని ధీమా వ్యక్తం చేశారు రాంచందర్ రావు తమ గెలుపునకు స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయని ఉద్ఘాటించారు. తమకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. తాను స్వయంగా ఇప్పటివరకు 23 జిల్లాల్లో యాత్రలు చేశానని తెలిపారు. ఇంకో నాలుగు జిల్లాల్లో యాత్ర చేయాల్సి ఉందని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను తామే గెలువబోతున్నామని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం : హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 29:** ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు.. ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు. కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉంటాయని.. వాటిని శుభ్రం చేయటం కోసం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేస్తారన్నారు. దీని వల్ల నీరు పరిశుభ్రమవుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తాను ప్రార్థించానన్నారు. ఈ రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు.

## సొంతూళ్లకు జనం ప్రయాణం

### కిటకిటలాడిని జూబ్లీ బస్ స్టాండ్



**హైదరాబాద్,సెప్టెంబర్29 :** దసరా పండగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో జూబ్లీ బస్టాండ్ జేబీఎస్ కిటకిటలాడుతోంది. నగరవాసులు కుటుంబ సమేతంగా ప్లలెలకు బయలుదేరి వెళ్తున్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్, సికింద్రాబాద్, రైల్వే స్టేషన్లలోనూ ప్రయాణికుల రద్దీ నెలకొంది. పండగ నేపథ్యంలో మరికొన్ని రోజులు ఈ రద్దీ కొనసాగే పరిస్థితులున్నాయి. మరోవైపు ప్రైవేటు, సొంత వాహనాల్లోనూ పెద్దఎత్తున గ్రామాలకు వెళుతున్నారు. దీంతో నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. పలు ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారు. దీంతో నగరంలో ఆయా ప్రాంతాలకు చేరుకునేందకు ప్రజలు నానా హైరానా పడ్డారు.

## మంద కృష్ణ మాదిగ పరామర్శ



**ఉప్పల్, సెప్టెంబర్ 29:** కొన్ని రోజులుగా సైనస్ తో బాధపడుతూ కోఠి ఈఎన్టీ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్న ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ సోమవారం పరామర్శించారు. వారితోపాటు జాతీయ నాయకులు మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ జాతీయ నాయకుడు కేశపాగ రామచందర్ మాదిగ, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి కొరపాక అంజి మాదిగ తదితరులు ఉన్నారు.

## సంపాదకీయం




# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో!

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్న ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు. భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఢిల్లీ బీజేపీకి కొత్త కార్యాలయం

## ● ప్రారంభించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29:** బీజేపీ ఢిల్లీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. దీన్ దయాళ్ మార్గ్‌లో కొత్తగా నిర్మించిన ఢిల్లీ బీజేపీ కార్యాలయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ప్రారంభించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్, పలువురు కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు కాగా, ప్రస్తుతం పండిట్ పంత్ మార్గ్ నుంచి పని చేస్తున్న ఢిల్లీ బేజేపీ కార్యాలయం ఇక నుంచి దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్ నుంచి పనిచేయనుంది. ఇప్పటి వరకూ అదె కుండటం, తాత్కాలిక కార్యాలయాల్లో పని చేసిన బీజేపీ కార్యాలయానికి ఇప్పుడు సొంత కార్యాలయం రావడం, అదికూడా నవరాత్రి రోజుల్లో ప్రారంభం కావడం పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. బీజేపీ కొత్త కార్యాలయాన్ని 825 చదరుపు మీటర్ల ప్లాట్‌లో 5 అంతస్తులతో నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం రెండు బేసమెంట్ లెవెల్స్ ఉన్నాయి. ఎకో-ఫ్రెండీ, అధునాతన సౌకర్యాలతో కార్యాలయాన్ని డిజైన్ చేశారు. గ్రౌండ్ ఎలోర్‌లో కాన్ఫరెన్స్ రూమ్, రెసెప్షన్ ఏరియా, కాంటిన్, 300 సీట్ల సామర్థ్యం కలిగిన ఆడిటోరియం ఏర్పాటు చేసారు. రెండో అంతస్తులో పార్టీ సెల్స్, సిబ్బందికి వసతి కల్పించారు. మూడో ఎలోర్ పార్టీ ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలకు కేటాయించారు. టాప్ ఫ్లోర్‌ను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్)కు రిజర్వ్ చేశారు. ఢిల్లీ ఎంపీలు, రాష్ట్ర స్థాయి ఇన్‌చార్జి నేతలకు రూములు కేటాయించారు. రూ.2.23 కోట్ల వ్యయంతో కొత్త కార్యాలయ నిర్మాణం జరిగింది.

# కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

## రాష్ట్ర హోదా హామీని విస్మరించారు

## మండిపడ్డ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా

**శ్రీనగర్,సెప్టెంబర్ 29 :** జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది




అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మ-రోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం(యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తామని, ఇది మూడు దశల పక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

# మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

## నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు

**ఖాట్మాండు,సెప్టెంబర్ 29:** నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా మరియు మరో ఇద్దరు సీనియర్ అధికారులపై కూడా ప్రయాణ నిషేధం విధించినట్లు అంతర్గత మంత్రి సోమవారం తెలిపారు. హింసాత్మక ఘటనలపై తాత్కాలిక ప్రధాని సుశీల్ కర్కి నియమించిన విచారణ కమిషన్ ఆదివారం ఈ పరిమితులను సిఫారసు చేసింది. అయితే నిషేధం ఇప్పటికే అమలులో ఉందని సోమవారం హోంమంత్రి ఓప్రకాష్ ఆర్యల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఐదుగురు వ్యక్తులు నేపాల్ వీడాలంటే వారు అనుమతి తీసుకోవాలని, ఏ సమయంలోనైనా విచారణకు హాజరు కావాల్సిందేనని కమిషన్ సభ్యుడు బిగ్యన్ రాజ్ శర్మ తెలిపారు. ఆటోమొబైల్, హోటల్ మరియు రిటైల్ ఇండిస్ట్రీస్ సహా ప్రైవేట్ రంగానికి 600 మిలియన్ డాలర్ల నష్టం ఏర్పడినట్లు నేపాల్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఎన్‌సిసిఐ) తెలిపింది. సోషల్‌మీడియా ఖాతాలపై విధించిన నిషేధం, ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 8న జెన్‌జెడ్ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో రెండు రోజుల్లో సుమారు 73మంది మరణించారు. పార్లమెంట్, ప్రభుత్వ భవనాలు దగ్ధమయ్యాయి. దీంతో నేపాల్ ప్రధాని కె.పి. శర్మఓలి రాజీనామా చేశారు.



# ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వండి


## సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29 :** సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది.ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

మొదటి పేజీ తరువాయి

సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు. అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్‌ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ



విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు. జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాద్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను వేడుకున్నా..





### రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

**విజయవాడ:** ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి.. తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు. "దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

## చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ

### గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

### ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ :** గన్నవరం అంతర్జాతీయ విమనాశ్రయంలో ఉడాన్ యాత్రీ కెఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కెఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయా లను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కా ర్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల





తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానా శ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నా రంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నా రు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

## జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

### వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి

### టీటీడీపై షర్మిల వ్యాఖ్యలు దారుణం

### మండిపడ్డ ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్



**న్యూఢిల్లీ :** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్-ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు. ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలపునిచ్చారు.

## సీన్ రివర్స్



మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. మాజీ మంత్రి రజినిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సొంత డిజిటల్ బుక్ యాప్‌లో ఫిర్యాదు అందడంపై వైసీపీలో కలకలం రేపింది. '2022లో చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజిని దాడి చేయించారు. మాజీ మంత్రిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌కి డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేరొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

## ట్రూ అప్ పేరిట విద్యుత్ భారం మోపిన జగన్

### మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి



**గుంటూరు :** బాదుడే బాదుడు నినాదంలో 'ట్రూ అప్' పేరిట విద్యుత్ భారాన్ని ప్రజలకు జగన్ పరిచయం చేశారని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గతంలో విద్యుత్ ఛార్జీల భారం ఇప్టపికీ భరిస్తున్నామని అన్నారు. ఇవన్‌ఈనమరచి జగన్, ఆయన బృందం విమర్శలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం 'ట్రూ డౌన్' పేరును పరిచయం చేస్తోందని చెప్పారు. మంగళగరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబు.. వీలైతేనే తగ్గిస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే చిత్తశుద్ధితో ఛార్జీలు తగ్గించి చూపించారని చెప్పారు. హ్యాండ్‌ల్యామ్స్, సెలూన్‌లకు సబ్సిడీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. స్వలాభం కోసం అధిక మొత్తానికి విద్యుత్ కొనుగోలు చేసిన జగన్ ప్రభుత్వం.. వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. శాసనమండలిలోనే ట్రూ డౌన్‌పై ప్రకటన చేయాలని భావించామని, అయితే, కాఫీ కోసం వైకాపా సభ్యులు గొడవ చేసి.. ముఖ్యమైన అంశం సభకు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ దే గెలుపు

## బి ఎం ఏ సమద్



**ఖమ్మం, సెప్టెంబర్ 29 : ( సమయం న్యూస్ ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ దే గెలుపు అని ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ జిల్లా చైర్మన్ , కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జి ఎంఏ. సమద్ సోమ వారం ఒక ప్రకటనలో అన్నారు. గత ఎన్నికలలో హైదరాబాదు పరిధిలో 24 అసెంబ్లీ స్థానాలలో 17 స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ నేడు అంతర్గత కలహాలతో బలహీన పడిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీకి ఇక్కడ బలం లేదని , కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఉపయో గపడు తున్నాయి అన్నారు. బిజెపి జనసేన తెలుగుదేశం కలసి జూబ్లీహిల్స్ ఎన్నికలలో పాల్గొన్నా కూడా కాంగ్రెస్ పార్టీ ను ఓడించలేవని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బి బిజెపి కీ బీ టీమ్ అని ఆరోపించారు. బిజెపి బి బీ ఆర్ ఎస్ లకు ఓటు వేస్తే అనేక అనర్థాలకు , మతతత్వం పెరుగుదలకు మనమే కారణమవుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు సునాయాసం అయినప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. జూబ్లీహిల్స్ ఎన్నిక తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా పార్టీ నాయకులు కార్యకర్తలు దృష్టి సారించి , ఇప్పటినుండే పార్టీ గెలుపుకు ప్రణాళికలు రచించాలని ఎం ఏ సమద్ పిలుపునిచ్చారు.

# దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సెప్టెంబర్ 29 :(సమయం న్యూస్ ) :** ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల ముత్తారెడ్డి, గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా తమ స్థలంలో అక్రమంగా కాలువ తవ్వారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం మమత రోడ్డుకు చెందిన సాంబశివరావు, తనకు స్వాతంత్ర సమరయోధుల పెన్షన్ వస్తున్నదని, తనకు ప్రభుత్వ ఇండ్ల స్థలం లేదా వ్యవసాయ భూమి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. కళాశాల మైదానం నందు దీపావళి షాపులు ఏర్పాటు చేయటకు అనుమతి ఇప్పించాలని కోరుతూ వ్యాపారస్థులు దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం రోజు బతుకమ్మ పండుగ జరుపుకోవాలి

## మద్దూరు -మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



**మద్దూరు మున్సిపాలిటీ,( మం) సెప్టెంబర్,29-09(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం 30.09.2025 అనగా మంగళవారం రోజు బతుకమ్మ పండుగ జరుపుటకు ఆదేశించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు పట్టణ మహిళలు మీయొక్క బతుకమ్మను తయారు చేసుకుని మద్దూరు మున్సిపాలిటీ అందు సాయంత్రం నాలుగు గంటల నుండి కార్యక్రమం చేసుకోవాలని మద్దూరు మున్సిపల్ కమిషనర్ తెలియ తెలిపారు.

# రేషన్ డీలర్లు అరెస్ట్.



**రాయపోల్,సెప్టెంబర్29:** రేషన్ డీలర్ల పెండింగ్ కమిషన్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన రాయపోల్ మండల రేషన్ డీలర్లను రాయపోల్ ఎస్ఐ మానస అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లను అరెస్టు చేయడంతో తమ ఉద్యమాలను ఆపలేరని గత ఆరు నెలలు కమిషన్ డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వెంటనే పెండింగ్ కమిషన్ డబ్బులు చెల్లించడంతోపాటు డీలర్ల కనీసం 5000 గౌరవ వేతనం క్వింటాళ్ కు రూ.300 కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అక్టోబర్ 1నుండి రేషన్ పంపిన నిలిపివేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో హరిబాబు సెట్,మదు, మద్దూరి ఎల్ల%శీ%,బిక్షపతి,రాం దాస్,లక్మారెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు రూఫ్ టాప్ సోలార్ ను వినియోగించుకునేలా చూడండి





## జిల్లా కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 29:( సమయం న్యూస్ ) :** రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుపై అవగాహన కల్గి ఉండి అర్హత కలిగిన గృహ వినియోగదారులు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజనపై సమీక్ష నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజన పథకం, సేవా పర్వ్ పై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ శ్రీనివాస చారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనపథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పర్వ్ పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంటిపై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు విద్యుత్ ఖర్చు తగ్గడంతో భారీ ప్రయోజనం కలుగుతుందని, అర్హత ఉన్న కుటుంబాలు వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల ప్రజలు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. సొంత ఇల్లు ఉన్న అధికారులు వెంటనే తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాలని, ఈ పథకం గురించి ఇతర వివరాల కోసం టి.జి. ఎన్.పి.డి.సి.ఎల్. హెల్ప్ లైన్ 1912 కు, ఇంకా సంబంధిత ఏఈ/డీఈ కార్యాలయాలను సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 29:( సమయం న్యూస్ ) :** ఆదర్శంగా జలగం నగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయ నిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఈనాడు పత్రిక స్టేట్ బ్యూరో ఎం.ఎల్. నర్సింహారెడ్డి లతో కలిసి సోమ వారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కనీవినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ప్రాణాల కాపాడు కున్నామని అన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలో మునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్ల రూపాయలతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు. జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారం కోసం తాపత్రయ పడకుండా విలువలతో ఈనాడు సంస్థ పని చేస్తున్నదని, విపత్తుల సమయంలో దేశ వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ వరదలతో దెబ్బతిన్న పాఠశాలను రెండు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు ఈనాడు సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ తరపున ఈనాడు సంస్థకు సంపూర్ణ మద్దతు అందిస్తామని ఎంపీ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన అనూహ్యమైన వరదల కారణంగా పాఠశాల దెబ్బతిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఈనాడు యాజమాన్యం 2 కోట్ల రూపాయలతో పునః నిర్మించేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. మంత్రి సూచనల మేరకు ఈనాడు యాజమాన్యానికి స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించామని, జలగం నగర్, నాయుడుపేట, పెద్ద తండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఈ పాఠశాల చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈనాడు సంస్థ నిర్మించే పాఠశాలతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ కు సూచించారు. స్థానిక మున్సిపల్ కమీషనర్, హెడ్ మాస్టర్ పాఠశాల నిర్మాణం త్వరగా జరిగేలా ఈనాడు యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని అన్నారు. పాఠశాల నిర్మాణంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్, సానిటేషన్ పైప్ లైన్ మొదలగు సంపూర్ణ వసతుల సౌకర్యం కోసం కూడా ఈనాడు యాజమాన్యం సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, ఈనాడు ప్రతినిధులు, హెడ్ మాస్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ,సెప్టెంబర్ 29:(సమయం న్యూస్) :** ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న అన్ని 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు

# కొడంగల్ లో శ్రీ సోమవంశ క్షత్రియ యువజన సమాజం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు



**కొడంగల్ మున్సిపల్(మం)సెప్టెంబర్,29-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలో శ్రీ సోమవంశ క్షత్రియ యువజన సమాజం ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు అయిన ఈరోజు దేవి మండపంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమము, 10 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలకు కన్యాపూజ మరియు అన్నదానము నిర్వహించడం జరిగింది, ఇట్టి అన్నదాన కార్యక్రమంలో కొడంగల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్, మిఠాయి రాజేందర్,కోట్రికే లక్ష్మీనారాయణగుప్త, రామ్ రెడ్డి, బస్వరాజు అడ్వకేట్, మురళీమోహన్ నామాజీ, డాక్టర్. అనుదీప్, రమేష్ రెడ్డి, హిందు వాహిని రాకేష్, బసవరాజ్ పాటిల్, వీరన్న, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించడం జరిగింది, అందరిని SSK దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున సన్మానించి, అమ్మవారి ప్రసాదాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో SSK సమాజ్ పెద్దలు రంగాపూర్ నర్సింగ్ రావు,డాక్టర్. హీరాలల్, మల్లికార్జున్, మోహన్, బసుదే సతీష్ కుమార్,లోంటే మధుసూదన్ రావు మరియు SSK సమాజ్ బంధుమిత్రులందరూ పాల్గొనడం జరిగింది.

30-09-25 Samayam_Layout 1 9/30/2025 4:35 AM Page 7



# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ






## గోదావరి అంజిరెడ్డి

**శేరిలింగంపల్లి సెప్టెంబర్29 సమయం న్యూస్.:** ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు,భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు పూర్తి





## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ,

**భద్రాది కొత్త గూడెం, సెప్టెంబర్ 29 :** ( సమయం న్యూస్ ) జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించిందని ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ), గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ , జెట్పిటిసి ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎంపీటీసీ , జెట్పీసీ ఎన్నికలు రెండు విడతలలో జరుగుతాయని వివరించారు. ఈ మే-రకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు . గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎలక్షన్ సూపరెంట్ రంగ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నరు.

# జిన్నారం మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 29(సమయం న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడంతో మహిళలు భారీగా తరలివచ్చి సంబురాలలో పాల్గొన్నారు. సంప్రదాయ వేషధారణలో రంగురంగుల చీరలు కట్టుకొని, తలపై అందంగా అలంకరించిన బతుకమ్మలను మోసుకువచ్చిన మహిళలు దేవాలయ ప్రాంగణాన్ని పూల పరిమళాలతో నింపారు.భక్తి గీతాలు, బతుకమ్మ పాటలతో వాతావరణం మారుమ్రోగింది. రామాలయం ప్రాంగణంలో వలయాకారంలో నిలబడి మహిళలు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు, యువతులు కూడా పెద్దలతో పాటు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. మహిళలు కుటుంబ సౌభాగ్యం, పంటల కోసం అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీకగా నిలిచిందని,



ఈ ఉత్సవాలు భవిష్యత్తు తరాలకు సంప్రదాయ వారసత్వాన్ని చేరవేస్తాయని వారు పేర్కొన్నారు.గ్రామంలోని రామాలయం వద్ద బతుకమ్మ ఉత్సవం చూసేందుకు గ్రామం లోని మహిళలు కుటుంబాలతో కలిసి విచ్చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ సాంప్రదాయ ఆటలు కూడా నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిన్నారం మున్సిపాలిటీలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగ వసంతఋతువులా కళకళలాడగా, రామాలయం ప్రాంగణం పూల పరిమళాలతో నిండిపోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





## జిల్లా కాంగ్రెస్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులకు దసరా సందర్భంగా కొత్త బట్టల పంపిణీ

### పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవే ఆయన లక్ష్యం



**వెల్దుర్తి సెప్టెంబర్ 29, (సమయం న్యూస్):** ఎవరూ లేని వృద్ధుల బాధలను చెప్పలేం. వెల్దుర్తి మండలంలోని మానేపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు నరేందర్ రెడ్డి సమయానికి 30 మంది వృద్ధులకు నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.రోజూ గ్రామంలో ఎవరూ లేని, కుటుంబ ఆదరణకు నోచుకోని సుమారు 30 మంది వృద్ధులకు స్వయంగా తన ఇంట్లోనే భోజనం ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. కుల మతాల పట్టింపులు లేకుండా అవసరమైన వారందరికీ భోజనాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామంలోని 30 మంది వృద్ధులకు బతుకమ్మ పండుగ సందర్భంగా కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, ఆర్థికంగా వెనకబడిన వారికి సేవ చేయాలనే ఆశయంతో సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. దీంట్లో ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదని, ఆయన తెలిపారు. ఇంకా మునుముందు ఇటువంటి కార్యక్రమాలు నిరుపేదలకు చేస్తానని, ఆయన మీడియాతో తెలపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొల్లారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమం

**- హాజరైన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి**



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 29(సమయం న్యూస్):** బొల్లారం మున్సిపల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల భాగంగా వెంకట్ రెడ్డి నగర్‌లో అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదానం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ, వెంకటేష్, గోపి, మధు, వెంకీ, విక్కీ, సురేష్, భాను, సాయి, ఆశీష్ తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.





సరూర్నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ వేడుకలకు హాజరైన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ, నగర్ మేయర్ విజయ లక్ష్మీ, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, టూరిజం ఎండి వల్లూరి క్రాంతి, సెర్ప్ సీ.ఈ.ఓ. దివ్య, విమలక్క, తదితరులు

: మెగా బతుకమ్మ

63.11 ఫీట్స్ హైట్

36 ఫీట్స్ విడ్త్

11 లేయర్స్

10.7 టన్నుల 9 రకాల పూలు

300 మంది మూడు రోజుల పాటు శ్రమించి మెగా బతుకమ్మను పేర్చారు

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాతకు ప్రత్యేక పూజలు



**కొడంగల్ మండలం, సెప్టెంబర్,29-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు దుర్గమాత అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు దుర్గమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పకీరప్ప, శివరాజ్, అశోక్, సూర్యప్రకాశ్, సాయిరామ్, నందు, నవీన్, నర్సింహ్మా, వరుణ్, తిరుమలేశ్, ఆశప్ప, వెంకట్రాములు, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

30-09-25 Samayam_Layout 1 9/30/2025 4:35 AM Page 8



# మదర్ డైరీ డైరెక్టర్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం



**హైదరాబాద్ సెప్టెంబర్29( సమయం న్యూస్).:** మదర్ డైరీ డైరెక్టర్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన శ్రీ సంధిలా భాస్కర్ గౌడ్ గారు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి, BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు గారితో కలసి మర్యాద పూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు మదర్ డైరీ డైరెక్టర్ సంధిలా భాస్కర్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు...

# స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ సెప్టెంబర్29(సమయం న్యూస్).:** మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కొడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు.అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు విడతలుగా జి పి ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ సెప్టెంబర్29( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీ 2 వ సాదారణ ఎన్నికలు – 2025 కు సంబంధించి మెదక్ జిల్లా నందు (2) రెండు విడతలలో ఎన్నికల నిర్వహణలో బాగంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం (2) వ ఫేజ్ లో మెదక్ జిల్లాలోని మెదక్ డివిజన్ కి సంబందించిన (10) మండలాలలో గల (244) గ్రామ పంచాయతిలకి మరియు (3) వ ఫేజ్ లో నర్సాపూర్ మరియు తూప్రాన్ డివిజన్ లకి సంబందించిన (11) మండలాలలో గల (248) గ్రామ పంచాయతిలకి ఎన్నికలు నిర్వహించటం జరుగుతుంది.

# జిల్లాలోని మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరణ.

**జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్**



**నిర్మల్ సెప్టెంబర్29( సమయం న్యూస్).:** జిల్లాలోని మద్యం దుకాణాలకు సంబంధించి ఈరోజు ఏడు దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 18 వ తేదీతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క దరఖాస్తులు మూడు లక్షల రూపాయల రుసుము ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు అక్టోబరు 23 న లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు చెప్పారు. 47 మద్యం దుకాణాలకు సంబంధించి గౌడ కులస్థులకు మూడు, దుకాణాలు, ఎస్సీలకు ఐదు దుకాణాలు, ఎస్టీలకు ఒకటిగా రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రిజర్వే షన్దుకాణాలకు దరఖాస్తు చేసుకునేవారు కుల ధృవీకరణ పత్రంతో పాటు, మూడు లక్షల రూపాయల డిడి లేదా చలాన్ జతపరుచాల్సి ఉంటుందన్నారు. కుల ధృవీకరణ పత్రం సమయానికి అందని పక్షంలో వారు నవంబరు 15 తేదీ వరకు అం దజేయాల్సి ఉంటుం దన్నారు. అండర్ టేకింగ్ పత్రం జతపరచాల్సి ఉంటుంది. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఏక్సైజ్ అధికారి, నిర్మల్" పేరున తీయాల్సి ఉంటుందని తెలిపారు.

# తెలంగాణ తల్లి చేతిలోకి మళ్లీ బతుకమ్మ వచ్చే వరకు పోరాడుదాం

- లండన్ బతుకమ్మ వేడుకల్లో
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**లండన్ సెప్టెంబర్29( సమయం న్యూస్).:** తెలంగాణ అంటే బతుకమ్మ.. బతుకమ్మ అంటే తెలంగాణ.. అందరూ పూలతో దేవుడిని పూజిస్తే మనం పూలనే దేవుడిగా పూజిస్తాంచిన్న పిల్లలను ఎత్తుకొని బతుకమ్మ ఆడేందుకు వచ్చిన ఆడబిడ్డలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.. నేను కూడా విదేశాల్లో ఉన్నా ఉద్యోగాలు, పనులు చేసుకుంటూ ఇలాంటి వేడుకల్లో పాలు పంచుకోవడం ఎంత కష్టమో నాకూ తెలుసు..దసరా రోజు విదేశాల్లో ఉన్న మన బిడ్డలను మిస్ అవుతాం.. లండన్ లో 2012లో తెలంగాణ జాగృతి ఏర్పాటు చేసుకున్నాం.. అప్పటి నుంచి ఏటా బతుకమ్మ సంబురాలు చేసుకుంటున్నాం..లండన్ జాగృతి అధ్యక్షుడు సుమన్ ఆధ్వర్యంలో ఇది తొమ్మిదో సంవత్సరం బతుకమ్మ చేసుకుంటున్నాం.. అందుకే తొమ్మిదో ఏడు వేడుకకు నేను హాజరయ్యానుజై తెలంగాణ అనని వ్యక్తి మనకు ముఖ్యమంత్రిగా ఉండటం మన ఖర్మ

ఆయన వచ్చుడు వచ్చుడే తెలంగాణ తల్లి చేతిలో నుంచి బతుకమ్మను తీసేసిండు.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిన రోజు ముందుగా రియాక్ట్ అయ్యిందే లండన్ జాగృతి వాళ్లు.. ఆ రోజు మనందరం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించుకొని ప్రభుత్వ చర్యను ఖండించాంమళ్లీ తెలంగాణ చేతిలో బతుకమ్మను పెట్టేవరకు మనందరం పట్టుదలతో పని చేయాలే.. రాష్ట్రం సాధించుకున్నా మన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడుదాం.. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మన తెలంగాణ ఒక ప్రాంతం మాత్రమే.. ఇప్పుడు మనది ప్రత్యేక రాష్ట్రం.. తెలంగాణ పండుగ అంటే ఇప్పుడు దేశం పండుగ.. ఆ సంస్కృతిని మనం కాపాడుకోవాలి

రేపు విదేశాల నుంచి హైదరాబాద్ కు కల్వకుంట్ల కవిత గారు..తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో విదేశాల్లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత గారు మంగళవారం హైదరాబాద్ కు చేరుకోనున్నారు. మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. ఈనెల 25న హర్యానాలోని రోహ్తక్ లో మాజీ ఉప ప్రధాని దేవిలాల్ గారి 112వ జయంత్యుత్సవంలో పాల్గొన్న కవిత గారు అదే రోజు ఢిల్లీ నుంచి ఖతార్ కు వెళ్లారు. ఖతార్ రాజధాని దోహా, మల్టా, లండన్ లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ దివాళీ మిలన్ అన్నకూట్ నిర్వహించండి

- తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



**హైదరాబాద్ సెప్టెంబర్ 29( సమయం న్యూస్).:** దివాళీ సందర్భంగా అన్ని శాఖలు దివాళీ మిలన్ అన్నకూట్ కార్యక్రమం నిర్వహించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా సూచించారు. జోన్ల వారీగా నిర్వహిస్తే అనేక శాఖలు కలసి సమావేశమవుతాయని, సమాజ్ అధికారులు కూడా పాల్గొనాలని కోరారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ తృతీయ అత్యవసర ప్రత్యేక సాధారణ సభ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అధ్యక్షతన సోమవారం జరిగింది. అగ్రసేన్ జయంతి సందర్భంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సికింద్రాబాద్లోని క్లాసిక్ గార్డెన్స్ లో మహిళా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించినందుకు ఋతు అగర్వాల్, ఆమె బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో సభ్యుల సంఖ్య పెంచడం, ప్రివిలేజ్ కార్డ్ ప్రధాన ప్రాజెక్టులు అవుతాయని చెప్పారు. అన్ని శాఖలు దీనికి సహకరించాలని అభ్యర్థించారు. ఎవరికైనా సూచనలు లేదా ఫిర్యాదులు ఉంటే కార్యాలయంలో కానీ, ఇమెయిల్ ద్వారా తెలిపితే వెంటనే వాటిపై చర్య తీసుకుంటామ న్నారు. మొదట మహారాజా శ్రీ అగ్రసేన్ పూజతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం లో అగర్వాల్ సమాజ్ గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, ముఖుంద్ లాల్ అగర్వాల్ , శ్యామ్ సుందర్ అగర్వాల్ , రమేశ్ అగర్వాల్ , మహేష్ నరేతా, అడ్వకేట్ సురేష్ అగర్వాల్ , జయ్ కుమార్ అగ్రవాల్, సంజయ్ అగర్వాల్, పీయూష్ అగర్వాల్ , సుభాష్ గార్గ్, దౌలత్ నర్సింహ్పురియా, దినేష్ నర్సింహ్పురియా, అశోక్ బన్సాల్, లక్ష్మీనారాయణ



అగర్వాల్ , అమిత్ అగర్వాల్, నవీన్ కుమార్ అగర్వాల్ , సర్లా షా, రాజేష్ గోయల్ తదితరులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మురళీనగర్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన జయంతి నిర్వహణకు తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తాని సన్మానించారు.లి

క్రీడా కమిటీ ఛైర్మన్ రమేశ్ అగ్రవాల్ అగర్వాల్ వారి బృందం, అలాగే అగర్వాల్ సమాజ్ మానసరోవర్ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్గూడ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను, అగర్వాల్ సమాజ్ బ్యాంక్వెట్ హాల్లో చెస్, క్యారమ్ పోటీలు నిర్వహించగా సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన సభ్యులు పాల్గొన్నారని, విజయవంతమైన కార్యక్రమానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఈ సంవత్సరం 5149 వి మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవాన్ని భవ్యంగా విజయవంతం చేసినందుకు అన్ని శాఖల పదవాధికారులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిర్వాహక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ప్రధాన కార్యక్రమంలో డాక్టర్ కుమార్ విశ్వాస్ కవిసమ్మేళనం, దాండియా విజయ వంతంగా నిర్వహించారని, అందులో సమాజ్ సభ్యుల ందరూ ఆనందంగా పాల్గొన్నారని తెలిపారు.

# బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ





**వరంగల్ సెప్టెంబర్ 29. (సమయం న్యూస్):** తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం, ఆరాధన అంతా బతుకమ్మలో ప్రతిబింబిస్తాయి..సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడిన ఎమ్మెల్యే నాగరాజు .గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ..తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారిని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు . మాట్లాడుతూ:–....సద్దుల బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. మహిళల పూజార్థత, భక్తిశ్రద్ధలతో నిండి ఉన్న ఈ వేడుక మన సమాజానికి ఒకతాటి, ఐక్యత, ఆనందాలను అందిస్తుంది. ఈ పండుగ ద్వారా ఆడబిడ్డల పట్ల గౌరవం, ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ సందేశం వెలువడుతుంది.మన ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ఘనంగా నిర్వహిస్తోంది. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా పూలతో ముస్తాబు అవుతున్న ఈ వేదికలు మన ఆధ్యాత్మికతకు, సాంప్రదాయాలకు ప్రతీకలు...

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, మహిళా శక్తివికాసం కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ఈ పండుగల వాతావరణంలో ప్రజల మధ్య సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

**అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో**



**సంగారెడ్డి సెప్టెంబర్29( సమయం న్యూస్). :** అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు - జిల్లాలో 1,88,895 మంది 0-5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల లో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల , కలెక్టర్ కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు . జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి , డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నార

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలి...

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**

**కరీంనగర్, సెప్టెంబర్-29 ( సమయం న్యూస్). :** ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, జిల్లా కలెక్టర్ లతో సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి. నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా, ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూహొజిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమై ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎన్నికల పరివర్తన నియమావళిని అనుసరించి నియమ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోనేటి నుండే ఎన్నికల కోడ్ అమలు.

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి విజేందిర బోయి.**




**మహబూబ్ నగర్ సెప్టెంబర్29( సమయం న్యూస్). :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున సంబంధిత గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు . సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికలు,రెండు దశలలో జరిగే ఎం .పి. టి .సి.,జడ్.పి .టి.సి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, తెలిపారు వర్షాల కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శిథిల, పాత భవనాల్లో ఉన్న వాణిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.పొంగి పొర్లుతున్న కాజ్ వే ల ట్రాఫిక్ వెళ్లకుండావద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధు-సూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,డి.పి.ఓ పార్థ సారథి తదితరులు ఉన్నారు

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నందు ఘనంగా ఆయుధపూజ

**దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**కొత్తగూడెం సెప్టెంబర్29( సమయం న్యూస్) :** ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు పాల్గొన్నారు.ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సీఐలు,ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు - కలెక్టర్ పి. ప్రావీణ్య

**MCC కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి.**

**ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721**

**జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి సెప్టెంబర్29( సమయం న్యూస్). :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు.

కలెక్టర్ మాట్లాడుతూ - రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి (%వీజజ%) అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసు కోవడానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**కొత్తగూడెం సెప్టెంబర్29( సమయం న్యూస్) :** ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం అమలులో భాగంగా జిల్లా పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా ఆది కర్మయోగి కార్యక్రమం క్రింద ఉన్న 130 గ్రామ పంచాయతీలలో విలేజ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం అత్యవసరమని స్పష్టంచేశారు. గ్రామాల అభివృద్ధి కోసం బోర్వెల్ మరమ్మతులు, కొత్త బోర్వెల్‌లు, రోడ్లు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, వ్యవసాయ ఆధునికీకరణ, డ్రోన్ల వినియోగం, ట్రాక్టర్లు, వాటర్ సెట్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, విద్యార్థుల కోసం డైనింగ్ హాల్స్, వైద్య సౌకర్యాలు, గ్రామాలలో పంట విస్తీర్ణం వివరాలు వంటి అంశాలను చేర్చి నివేదికలు సమర్పించాలని సూచించారు.సెప్టెంబర్ 30వ తేదీలోగా అన్ని గ్రామ పంచాయతీలలో ఆదిశేవా కేంద్రాలను ప్రారంభించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం విలేజ్ యాక్షన్ ప్లాన్ ను ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను ఐటీడీఏ పీవో రాహుల్ పర్యవేక్షించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

అక్టోబర్ 2న ఆది కర్మయోగి అభియాన్ అమలవుతున్న అన్ని 130 గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించాలనీ, ఆ గ్రామసభలలో ప్రజల అవసరాలు, అభివృద్ధి సూచనలు, కార్యాచరణలపై చర్చించి వాటిని ప్రణాళికల్లో ప్రతిబింబింపజేయాలని తెలిపారు.గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం కలిగి, ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, సమయపాలనతో కార్యక్రమాలను అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# చైనా చారిత్రాత్మక నిర్ణయం

**భారత ఫార్మా రంగానికి నూతన దశ! ● డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.**



**హైదరాబాద్ సెప్టెంబర్ 29 ( సమయం న్యూస్):** భారతదేశం నుండి ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై ఇప్పటివరకు అమల్లో ఉన్న 30 శాతం దిగుమతి సుంకాన్ని చైనా ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామమని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ఎస్ఆర్సి ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇకపై భారతదేశానికి చెందిన ఔషధ ఉత్పత్తులను ఎటువంటి దిగుమతి సుంకం లేకుండా చైనాకు ఎగుమతి చేసే అవకాశం లభించడం ద్వారా, భారత ఫార్మా పరిశ్రమకు కొత్త అవకాశాల ద్వారం తెరుచుకున్నట్టయిందని ఆయన పేర్కొన్నారు. యుఎస్ మార్కెట్ ప్రస్తుతం ఖరీదైనదిగా మారుతున్న నేపథ్యంలో, చైనా తీసుకున్న ఈ నిర్ణయం భారత కంపెనీలకు ప్రత్యామ్నాయంగా బలమైన మార్కెట్‌గా నిలుస్తుందని తెలిపారు. ఈ నిర్ణయంతో భారత్–చైనా మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడటమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధికి ఇది కొత్త ఊపును ఇస్తుందని ఆయన విశ్లేషించారు. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశం ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నందున, చైనా ఇచ్చిన ఈ ఆర్థిక ప్రోత్సాహం ద్వారా భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ చైన్‌లో మరింత బలమైన స్థానం సంపాదిస్తుందని డాక్టర్ రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ఔషధ పరిశ్రమ నాణ్యత, విశ్వసనీయత, సామర్థ్యం విషయాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇప్పుడు చైనా కూడా భారత ఫార్మా శక్తిని సమ్మతిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం, ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల అభివృద్ధికి దోహదం చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత ఔషధ కంపెనీలకు ఎగుమతుల పెరుగుదల, కొత్త పెట్టుబడుల అవకాశాలు, ఉద్యోగాల సృష్టి వంటి అనేక పాజిటివ్ ప్రభావాలు కనిపించనున్నాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెల్లడించారు.

# రిటర్నింగ్ అధికారులకు శిక్షణ



**ఆదిలాబాద్, సెప్టెంబర్29 ( సమయం న్యూస్):** ఎంపీటీసీ, జడ్పీటీసీలు, గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మధ్యాహ్నం సెకండ్ ఆర్డినరీ ఎలక్షన్స్, 2025 గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికలు సందర్భంగా రిటర్నింగ్ అధికారి (స్టేజ్–2), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు స్టేజ్ 1గా నియమితులైన అధికారులకు శిక్షణ కార్యక్రమం జడ్పీ మీటింగ్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్ లోకల్ బాడి, సంబంధిత అధికారులతో కలసి శిక్షణ కార్యక్రమం లో పాల్గొని దిశా నిర్దేశం చేశారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలు



**బాన్సువాడ సెప్టెంబర్29( సమయం న్యూస్):** స్వగ్రామం బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం,దేశాయ్ పేట్, పాత బాన్సువాడ చావిడి వద్ద మరియు బాన్సువాడ పట్టణంలోని రామాలయం దగ్గర మరియు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి – పుష్ప దంపతులు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి పోచారం సోని రెడ్డి గారు ఈ బతుకమ్మ సంబరాలలో బాన్సువాడ గ్రామీణ మండలం మరియు బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ఆడబిడ్డలు పాల్గొన్నారు

# విధుల్లో చేరిన భూపాలపల్లి డీసీ



**భూపాల పల్లి సెప్టెంబర్ 29( సమయం న్యూస్):** డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన గంద్ర నవీన్ రెడ్డి సోమవారం ఉదయం విధుల్లో చేరారు. జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన నవీన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తండ్రి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెసులుకున్నారు. ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ

**పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం సెప్టెంబర్29( సమయం న్యూస్):** ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు పాల్గొన్నారు. ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సీఐలు,ఆర్ఐలు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తక్షణమే అమలులోకి ఎన్నికల నియమావళి

**● కలెక్టర్, ఎన్నికల అధికారి విజేందిర బోయి**



**మహబూబ్ నగర్ సెప్టెంబర్29( సమయం న్యూస్):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున సంబంధిత గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లావ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికలు,రెండు దశలలో జరిగే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, తెలిపారు వర్షాల కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిథిల, పాత భవనాల్లో ఉన్న వాణిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. పొంగి పొర్లుతున్న కాజ్ వే ల ట్రాఫిక్ వెళ్లకుండా వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పి సిఈఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,డి.పి.ఓ పార్థ సారథి తదితరులు ఉన్నారు

# బతుకమ్మ సంబరాల్లో వరంగల్ మేయర్

**వరంగల్, సెప్టెంబర్ 29 (సమయం న్యూస్):** సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ చిన్న వడ్డేపల్లి బండ్ పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సోమవారం కార్పొరేటర్ కావేటి కవిత తో కలిసి బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని మహిళలతో ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ చిన్నవడ్డేపల్లి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు నగర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇంచేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొనే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణ లోనే ఉందన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలు ఉండాలని, ఈ పండుగను ప్రజలందరూ సుఖ ,సంతోషాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మేయర్ క్యాంప్ కార్యాలయం లో గునుగు,తంగేడు, తీరొక్క పువ్వులతో భక్తిశ్రద్ధలతో భారీ బతుకమ్మను పేర్చి కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ కావేటి కవిత, సురేష్ జోషి, మహిళలు, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# భూసమస్యల పరిష్కారానికి చర్యలు

**పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 ( సమయం న్యూస్):** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 29 ( సమయం న్యూస్):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

30-09-25 Samayam_Layout 1 9/30/2025 4:35 AM Page 11





# ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు



**ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు.**

ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు.

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు. భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

# ఆసియా కప్ ట్రోఫీతో పారిపోయిన పాకిస్థాన్ మంత్రి



**దుబాయి:** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఆసియా కప్ ఆడిన భారతదేశం, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ అంతర్గత మంత్రి కూడా అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోవడానికి నిరాకరించింది. భారత వైమానిక జెట్లను కాల్చివేసినట్లు తన దేశం చేసిన వాదనను ప్రస్తావిస్తూ, ఇటీవల ఆయన రెచ్చగొట్టే ట్వీట్ కూడా చేశారు. అంతేకాకుండా ఉగ్రవాద భావజాలంతో భారతీయ పౌరులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పడానికి వారితో కరచాలనం, ట్రోఫీ అందుకోవడానికి నిరాకరించింది. ఏ ఇతర అధికారి నుంచైనా ట్రోఫీని స్వీకరించడానికి మెన్ ఇన్ బ్లూ సిద్ధంగా ఉందని స్పష్టంగా చెప్పింది. కానీ నఖ్వీ మాత్రం స్పందించలేదు. దీని ఫలితంగా విజేత జట్టుకు కప్ ఇవ్వలేదు. పాకిస్తాన్ తన కపట బుద్ధి చూపించుకున్నా సరే భారత జట్టు వేడుకలకు వెనుకాడలేదు. 'ఊహాత్మక ట్రోఫీ'తో సెలబ్రేషన్స్ చేసుకుంది. ఆన్‌లైన్ ఎమోజీలను వాడుకొని అభిమానులకు ఆనందాన్ని పంచింది. 2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ విజయాన్ని రోహిత్ శర్మ ఆసక్తికరంగా జరుపుకున్నాడు, 2022లో ఫిఫా ప్రపంచ కప్ గెలిచిన తర్వాత లియోనెల్ మెస్సీ ట్రోఫీ వాక్‌ను గుర్తుకు తెచ్చింది. ఆసియా కప్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ఆ సెలబ్రేషన్ శైలిని అనుకరించాడు. పాకిస్తాన్ మంత్రి కప్ ఇవ్వకుండా వెళ్లిపోయినా ఊహాత్మక కప్‌తో ఆ వాక్‌ను గుర్తు చేశాడు. చేతిలో ట్రోఫీ లేకపోవడం విజేత జట్టు మానసిక స్థితిని దెబ్బతీసినట్లు కనిపించడం లేదు. అన్నింటికంటే, ఒక ప్రధాన పోటీ ఫైనల్‌లో ఒకరి ప్రధాన ప్రత్యర్థిపై ఉత్కంఠభరితమైన విజయం తర్వాత ఇలాంటిది చాలా చిన్నది అయిపోతుందని. అదే టీమిండియా ఆటగాళ్లలో కూడా కనిపించాం. చిరకాల ప్రత్యర్థినిపై ఉత్కంట పోరులో గెలిచిన ఆత్మవిశ్వాసం, ఆనందం వారిలో కనిపించింది. కప్ చేతులో లేదనే భావన ఏ మాత్రం లేదు. ప్రజెంటేషన్ వేదికపై ఇలా చేసిన టీమిండియా ఆటగాళ్లు తర్వాత సోషల్ మీడియాలో కూడా ఎమోజీలతో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. హార్దిక్ పాండ్యా తన టీ20 వరల్డ్‌కప్‌లో ఇచ్చిన స్టిల్‌ను మరోసారి ఇచ్చి దాని పక్కనే కప్ ఎమోజీ పోస్టు చేశాడు. ఆ ఫోటోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. మిత్రులు అభిషేశర్మ, శుభ్‌మన్ గిల్ కూడా ఎమోజీ కప్‌తో సెలబ్రేషన్స్‌చేసుకున్నారు. ఫోటోను ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దానికి విన్నర్ అని క్యాప్షన్ పెట్టారు. ఆసియా కప్ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగి ఇండియాకు విజయాన్నే కాదు ట్రోఫీని అందించిన తిలక్ వర్మ కూడా సూర్యకుమార్‌తో కలిసి ఎమోజీకప్‌తో ఫోజులు ఇచ్చారు. సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2025 ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై భారతదేశం వరుసగా మూడవ విజయం సాధించింది. ఒకటి ఫైనల్‌లో అయింతే రెండు టోర్నమెంట్ గ్రూప్, మరొకటి సూపర్ 4 దశల్లో వచ్చాయి. మెన్ ఇన్ బ్లూ మూడు మ్యాచ్‌లను ఛేజింగ్‌లో గెలిచింది.

# బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా మిథున్ మన్హాస్



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగుపెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు. 1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్?లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి. అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూర్య రెండుసార్లు షేక్‌హ్యాండ్ ఇచ్చాడు

## సూర్యకుమార్‌పై పాక్ కెప్టెన్ ఆరోపణలు



ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓడిన పాకిస్థాన్ మరోసారి వక్రబుద్ధి ప్రదర్శించింది. మ్యాచ్ అనంతరం ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా భారత జట్టును తీవ్రంగా విమర్శించాడు. భారత్ తన చర్యలతో క్రికెట్‌ను అగౌరవపరుస్తోందని అన్న సల్మాన్, కెప్టెన్ సూర్యకుమార్‌పై కూడా గంభీరమైన ఆరోపణలు చేశాడు. ఈ టోర్నీలో భారత్- పాక్ తలపడిన తొలి మ్యాచ్ నుంచే కాంట్రవర్సీలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14న జరిగిన ఈ మ్యాచ్‌లో పాక్ ఆటగాళ్లకు టీమ్‌ఇండియా ప్లేయర్లు షేక్‌హ్యాండ్ ఇవ్వలేదు. ఇది వివాదస్పదం అయ్యింది. ఆ తర్వాత సూపర్ 4, ఫైనల్ లోనూ టీమ్‌ఇండియా ప్లేయర్లు ఇదే ఫాలో అయ్యారు. దాయాది దేశం ఆటగాళ్లతో కరచాలనం చేసేందుకు నిరాకరించారు. ఫైనల్ మ్యాచ్ అనంతరం ట్రోఫీ ప్రజెంటేషన్ సమయంలో కాసేపు హైడ్రామా జరిగింది. పాకిస్థాన్‌కు చెందిన మోసిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఈయన ఏసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఛాంపియన్‌గా నిలిచిన టీమ్‌ఇండియాకు ట్రోఫీ అందించాల్సి ఉంది. కానీ ఆయన చేతులమీదులగా ట్రోఫీ తీసుకునేందుకు మనోళ్లు నిరాకరించారు. దీంతో నఖ్వీ ట్రోఫీని తీసుకుని వెళ్లిపోయారు. ఫైనల్లో భారత్ చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయిన తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఆఘా మాట్లాడుతూ "ఈ టోర్నమెంట్‌లో భారత్? చర్యలు మమ్మల్ని చాలా నిరాశపర్చాయి. కరచాలనం చేయకపోవడం మమ్మల్ని అగౌరవపర్చినట్లు కాదు, క్రికెట్‌ను అగౌరవపరుస్తున్నారు" అని సల్మాన్ అన్నాడు. "మంచి జట్లు ఇలా ప్రవర్తించవు. కానీ మేం మా బాధ్యతలను నెరవేర్చాలని కోరుకున్నాము. అందుకే ట్రోఫీతో ఒంటరిగా ఫోజులిచ్చాము. మేం అక్కడ నిలబడి మా పతకాలను అందుకున్నాము. నేను కఠినంగా మాట్లాడాలనుకోవడం లేదు. కానీ వాళ్లు చాలా అగౌరవంగా ప్రవర్తించారు" అని తెలిపాడు. కాగా, ఈ క్రమంలోనే కెప్టెన్ సూర్యపై పాక్ సారథి సల్మాన్ గంభీరమైన ఆరోపణలు చేశాడు. తనకు సూర్య రెండుసార్లు షేక్ హ్యాండ్ ఇచ్చినట్లు ప్రెస్ కాన్ఫరెన్స్ లో చెప్పాడు. "టోర్నీ ప్రారంభం కాకముందు, సెప్టెంబర్ 09న కెప్టెన్ల ప్రీ టోర్నమెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. ఆ సమావేశంలో మేమిద్దం కలిశాం. అప్పుడు సూర్య నాకు రెండుసార్లు షేక్?హ్యాండ్ ఇచ్చాడు. కానీ కెమెరాల ముందు మాత్రం అతడు నాతో చేయి కలపడు. అయితే అతడు తనకు ఇచ్చిన సూచనలు పాటిస్తున్నాడేమో. కానీ, ఇది అతడి వ్యక్తిగతానికి సంబంధించినది అయితే మాత్రం నాకు షేక్ హ్యాండ్ ఇచ్చేవాడే" అని సూర్యపై ఆరోపణలు చేశాడు. అలాగే టీమ్‌ఇండియా ప్రజెంటేషన్ సెషన్?లో పాల్గొనకపోవడంపైనా అఘా స్పందించాడు. "క్రికెట్?లో నేను ఇలాంటిది చూడడం ఇదే తొలిసారి. ఈ టోర్నీలో ఏదైతే జరిగిందో అది దురదృష్టకరం. అయితే ఇది ఎక్కడో ఒక చోట ఆగిపోతుందని నమ్ముతున్నాను. ఎందుకంటే ఇలాంటివి క్రికెట్ ఆటకు మంచివి కాదు. గతంలో జరిగినట్లే ఇవాళ కూడా ఏసీసీ ప్రెసిడెంటే ట్రోఫీని అందించాలని అనుకున్నారు. కానీ వాళ్లు అది స్వీకరించకపోతే ఎలా? మరి ఆయన నుంచి దానిని అంగీకరించకపోతే, ట్రోఫీని ఎలా అంగీకరిస్తారు?" అని అఘా అన్నాడు.






## మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ : సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వం-రుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.





## నేచురల్‌లుక్స్‌లో డింపుల్‌హయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయి-న్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

## నందమూరి తారకరత్న జ్ఞాపకాల్లో ఆలక్య

ఒకటో నంబర్ కుర్రాడు' సినిమాతో హీరోగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు నందమూరి తారకరత్న. ఎన్నో సినిమాల్లో కథానాయకుడిగా నటించి మెప్పించారు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ అదరగొట్టాడీ నందమూరి హీరో. అమరావతి సినిమాలో తారకరత్న విలనిజానికి ఏకంగా నంది అవార్డు కూడా వచ్చింది. తాత ఎన్టీఆర్ లాగే సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ రాణించాలనకున్న తారకతర్న ఊహించని విధంగా చిన్న వయసులోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయాడు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న అతను గుండెపోటుకు గురయ్యాడు. సుమారు 23 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత 2023 ఫిబ్రవరి 18 శివరాత్రి రోజున తుదిశ్వాస విడిచాడు. తారకరత్న మరణంతో నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇక ప్రేమించి పెళ్లి చేసుకున్న అతని భార్య అలేఖ్యా రెడ్డి ఇప్పటికీ ఈ విషాదాన్ని జీర్ణించుకోలేకపోతోంది. నిత్యం తారకరత్న తో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ జీవితాన్ని గడుపుతోంది. తాజాగా మహాలయ అమావాస్య సందర్భంగా తన ముగ్గురు పిల్లలతో కలిసి తారకరత్నకు నివాళు లర్పించింది. అనంతరం ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి ఎమోషనల్ అయ్యింది. నా మనసులో భరించలేని బాధ ఉంది. అది ఎప్పటికీ మానిపోని గాయమని తెలుసు. నీ కళ్లు శాశ్వతంగా మూసుకున్న తర్వాతే నీ కోరిక నెరవేరింది. అదే క్షణంలో మిగతావన్నీ కూడా నీతో పాటే వెళ్లిపోయాయి. ప్రస్తుతం నాకు బాధ కలిగించే రోజుల్లో.. నీ కథను తిరిగి వ్రాయడానికి చాలా ఆసక్తిగా ఉన్న ప్రపంచంలో ప్రయాణిస్తున్నా. కాలం గడిచే కొద్దీ నిన్ను మరింతగా మిస్ అవుతున్నా. కొన్ని రోజుల పాటు ఊపిరి పీల్చుకోవడానికి చాలా కష్టంగా అనిపించించింది. దుఃఖం నా గొంతును చుట్టుకున్నట్లు, నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్లుగా.. అయినప్పటికీ నేను ఆశను వదులుకోను.. ఎందుకంటే నీ గుండె చప్పుడు ఇప్పటికీ నాలో బతికే ఉంది. అది ఎన్నటికీ నిన్ను గుర్తు చేస్తుంది' అంటే తన భర్తపై తనకున్న ప్రేమకు అక్షర రూపమిచ్చింది తారకరత్న. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. నందమూరి అభిమానులు అలేఖ్యా రెడ్డికి ధైర్యం చెబుతూ కామెంట్స్ పెడుతున్నారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**